# విరహానికిదారి

అందమైన సాయంత్రం. ఉల్లాసం కలిగించే చల్లని పిల్లగాలులు వీచే సమయంలో...సుందరమైన ఉద్యాన వనంలో పద్మావతీ రాకుమారిని సరస సల్లాపాల్లో ముంచెత్తుతున్నారు చెలికత్తెలు. పద్మ చిరుకోపాన్ని చెలులపైన నటించి కొలనులోని నీళ్ళని వాళ్ళపైకి చిమ్మి అలుక తీరక మొఖాన్ని ముడుచుకొని కొలను ప్రక్కగా కూర్చొని కొలనులోని ఎర్రని పద్మాలని చూస్తోంది చల్లని పిల్లగాలులు మల్లెల సౌరభాన్ని తోడు తెచ్చుకొని పద్మ శరీరాన్ని తాకుతున్నాయి

ఆ సమయంలో చెలికత్తెల పదునైన చిలిపి మాటలు పద్మని ఆహ్లాదపరచిన మాట నిజం. కాని సిగ్గువల్ల వాళ్ళపైన అలుక నటిస్తోంది నిజానికి వాళ్ళలా అంటూంటే ఆమెకి అదోలా హాయిగా వున్నది అంతలోనె వాళ్ళ మాటలకి మళ్ళీ సిగ్గుపడింది. చెలికత్తెలలో ముఖ్యురాలైన చంద్రిక అన్నది.

"రాకుమారిగారి ఆగ్రహంలో అలుక తీర్చడం మనతరంకాదు. ఇక వైకుంఠం నుండి సాక్షాత్తు నారాయణుడే రావాలి."

ఆ సమయంలోనే పద్మావతి తల్లి ధరణీదేవి, తండ్రి ఆకాశరాజు అక్కడికి వచ్చారు. దూరంనుండి పద్మని కొలను గట్టునచూసి చాలాగర్వ పడ్డారు. పద్మలాటి కుమార్తెని వాళ్లు పొందినందుకు చాలా గర్వపడ్డారు మళ్ళీ. "అమ్మా! పద్మా!" పిలిచేరాయన. పద్మ తండ్రిని సమీపించి నమస్కరించింది. ఆకాశరాజు పద్మ తలని ఆప్యాయంగా నిమిరి

"తల్లీ! నీ మనసు తెలీని వాడిని కాదు. నీవు సాక్షత్తు లక్ష్మీదేవివి. కారణ జన్మరాలివని శ్రీనాగవమునీంద్రులు చెప్పివున్నారు. నారాయణుడే నాకల్లుడు కాగలడను కోడంలో ఏ మాత్రం సందేహం నాకు లేదు. త్వరలోనే నీ స్వయంవరం చాటిస్తాను. ఆ నారాయణుడు నిన్ను వెదక్కుంటూ స్వయంగా. వస్తాడు.

తండ్రి మాటలు విని పద్మ సిగ్గుతో వాడిన మొఖంతో అందంగా వంగి తండ్రి పాదాలకి నమస్కరించింది

o o o o

---

చందు సోంబాబు

---

పద్మావతి ఒంటరిగా ఉద్యానవనంలో కుర్చుని నారాయణుని గురించి కలలు కంటున్న సమయంలో ఓ పెద్ద ఏనుగొకటి అల్లరిచేస్తు అటు పరుగెత్తు కొచ్చింది. పద్మ కంగారు పడుతు నించున్న సమయంలో వేటగాని రూపంలో వున్న ఒక పురుషునిచూసి పద్మ సమ్మోహితురాలైంది. వేటగాడు చిరునవ్వుతో ఆమెని సమీపించి

"నా పేరు శ్రీనివాసులు. తండ్రి వాసుదేవుడు, తల్లి దేవకీదేవి. నాఅన్న బలరాముడు. చెల్లెలు సుభద్ర. అర్జునుడు నాకు మిత్రుడు" అని తన గురించి చెప్పాడు. అతని కళ్ళల్లోగల ఆకర్షణకి పద్మ సమ్మోహనాస్త్రం తనపైన ఎవరో ప్రయోగించినరీతిగా అతని వంకచూస్తు వుండిపోయింది.

"నిన్ను గురించి తెలియ జెప్పుట యుచితమని నా ఉద్దేశ్యం," అన్నాడు శ్రీనివాసులు వంటిని సవరించుతు.

పద్మ తేరుకుని అన్నది "ఇచటకు పురుషులు రాకూడదు. నిన్ను గురించి చెప్పేవు కనుక, నా గురించీ కూడా చెప్తుతాను! విను నాపేరు పద్మావతి. ఆకాశరాజు కుమార్తెను. యువరాణీని. ఎవరైనా చూస్తే ప్రమాదం వెంటనే వెళ్ళిపో" అన్నది కొంచెం ఆందోళనగా, అతన్ని చూసిన క్షణంలోనే పద్మావతి మనసు తెలీని వేదనకి గురి అయింది.

"ఎంత చక్కని పేరు," అన్నాడు శ్రీనివాసులు ఆమెని సమీపిస్తు. పద్మావతికి వెనక్కి జరగాలనిపించ లేదు.

"శ్రీనివాసులు," అని పద్మ కూడా మనసులో అనుకున్నది.

"నీ కళ్ళల్లోకి చూస్తుంటె సాక్షాత్తు నా లక్ష్మిని చూసినట్టుంది,"

పద్మ ఒక క్షణం అతనివంక చూసింది. ఆమె కతన్ని ఎక్కడో చూసినట్లుగావుంది ఎక్కడా? ఎప్పుడు! ఆలనాడు శ్రీరామ చంద్రునిలా ఇతన్ని చూస్తె మనసు పారవశ్యంచెందుతుంది. కానీ ఈతడు వేటగాడు (బోయ)

"పద్మా! నీ కోసమే నేనింత కాలం బ్రతికానే మోననిపిస్తోంది వుండలేను" ఆవేశంగా పద్మ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు అదే సమయంలో పద్మావతిని వెదుకుతూ చెలికత్తెలు వచ్చి, బోయ మనిషి సన్నిధిలో రాణి వారిని చూసి కలవరపడి పోయారు.

"వెళ్ళిపో శ్రీనివాసులూ! నువ్వెళ్ళిపో, అదుగో నాచెలులు వస్తున్నారు.

(తరువాయి 19-వ పేజీలో)

(14-వ పేజీ తరువాయి)

వారు గొడవ చేసిన నిన్ను భటులు బంధించగలరు. వెళ్ళిపో. నిన్ను చూస్తుంటె నాకెందుకో మనసు తెలీని స్థితికి గురిఅవుతోన్నది. వెళ్ళిపో. నన్ను బాధించక వెళ్ళిపో,"

శ్రీనివాసులు నిర్లక్ష్యంగా నవ్వేశాడు." పద్మ నిన్ను చెపట్టకుండా నేను వుండలేను. నిన్ను చూసిన తొలిక్షణం లోనే నా మనసు నీకంకితం చేశాను. నువ్వే నా భార్యవు కావాలి,—

అక్కడ కేతెంచిన చెలికత్తెల్లో చంద్రిక అన్నది

"ఓరి దురాంతా! ఈమె ఎవరనుకొంటున్నావ్! నీబోటి వాడికి రాజకుమారి కావాలా. ఎవరైనవిన్న నవ్విపోగలరు. వెళ్లు వెళ్లు, ఈ విషయము గనక మా రాజుగారికి తెలిస్తే నీ తల తీస్తారు. వెళ్లు. యీ పద్మావతి దయ గలది గనుక బ్రతికి పోయావు. తిరిగెప్పుడు ఈ దిశకేసి రాకు".

శ్రీనివాసులు కెందుకో కళ్లలో నీరు గిర్రున తిరిగింది. మెల్లగా అన్నాడు.

"పద్మా! నీ చెలులమాట విన్నావుగా! నే వెళుతున్నా పద్మా! నిజమే! నాకు మరణముగలదని నాకు తెలుసు తెలిసికూడ నిన్ను పొందా లన్న కోరిక నన్ను చంపుతోంది. నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. ప్రేమించడం తప్పు కాదు. అలాటప్పుడు నేను నిరాపరాధినె నిరపరాధిని ఆకాశరాజు మాత్రం ఎంగుకు చంపుతాడు. అలాగే! అలాగే పద్మా. ఇంక నేనిక్కడేవుండి నీ మనసును కష్టపెట్టడం నాకిష్టం లేదు. వెళ్తున్నాను,"

పద్మావతి చాలా సేపటివరకు చెలులతో మాటాపలుకు లేకుండా అతడు వెళ్లిన దిక్కునే చూస్తువుండి పోయింది పద్మమనసులో ఏదోచల్లగా అయిపోయింది. అతన్ని చూడాలనిపిస్తోంది. అతను వెళ్లిపోతున్న, అతన్ని తప్పట్లుకొట్టి పిలవాలనిపించింది. మనసు లాగుతోంది. చెలులు ప్రక్కనే వున్నారన్న ధ్యాస కూడా పద్మకి లేకపోయింది.

*"శ్రీను," అంటూ పద్మ మూర్ఛ* పోయింది.

★

---

# ప్రకటన

మచిలీపట్నం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

**EP 112/69 in SC 463/68**

**Between:**

కొత్రుద్ధ కుటుంబరావు - DHR
(వాది)

**and**

తమ్మిన లక్ష్మనరసమ్మ JDR (ప్రతివాది)

ఈ దిగువ కనపరచిన ఆస్తి పై కోర్టువారి వల్ల పై కోర్టులో ది 15-12-69 వ తేదీన ఉదయం 10 గంటలు లగాయతూ వేలం బహిరంగంగా వేయబడును ఆస్తి వివరం.—

కృష్ణా డిస్ట్రిక్టు బందరు సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా గిలకలదిండి గ్రామంలో యున్నటువంటిన్ని JDR ప్రతివాదిక్కి సంపూర్ణ స్వాధీన హక్కు భుకములు కల్గినటువంటిన్ని యీ నెంబరు డిక్రీబాకి డిక్రీ ఖర్చులు వగైరాల క్రింద పై కోర్టువారి వల్ల జప్తు కాబడినటువంటిన్ని వేలం కావలసిన ఆస్తి.

గిలకలదిండి క్రొత్త మ్యునిసిపల్ వార్డు 28 Door No. 28/34, పెంకుటి యిల్లు నివేశన స్థలం-1676 చ.అ. స్థలం. అందులోని పెంకుటిల్లుకు హద్దులు

తూర్పు— బలగం శ్రీరాములు యింటి గోడ హద్దు 49 అ లు

దక్షిణం—తమ్ముమీరా సాహెబ్ యింటి వరసందు హద్దు 32 అ. లు

పడమర— బలగం గోవిందు భార్యా ముత్యాలమ్మ నివేశన కాళీ స్థలం హద్దు 48 అ. లు

ఉత్తరం— బలగం పుల్లయ్య భార్యా సుబ్బమ్మ కాళీ నివేశన స్థలం హద్దు 48 అ లు

వెరశి హద్దులమధ్య 1676 చ అ. లు

చ. మీగుల్లు స్థలం అందులోగల వెనుకముందు వసారాలుగల పెంకుటి యిల్లు, యింటిగల తల్పుదర్వాజా వగైరా యావత్తు విశిష్ట సామానులు తోసహా వేలం వేయబడును.

వాది DHR కిమ్మత్తు రు. 500/-

మ్యునిసిపల్ పన్ను 1/2 సం॥
రు. 32/-

N.B. - Encomberence దాఖలా ది 14-2-69 న వడ్డెం లక్ష్మిపేర రు. 3500/- ల్కు అస్వాధీనపు తనఖా వుండి యున్నది. సదరు తనఖా డిక్రీదర్మిలా జుర్గినందున్న లోబడనవుసరం లేదు.

**A. Venkatapathi**
**DHR** వాది తరపు అడ్వకేటు

అన్ని రకములైన
అచ్చు పనులకు
ఉదయా ప్రింటర్స్
సుల్తాన్ బజారు
హైదరాబాదు.